W W W.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
8-6-2025





05

సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో

# మందుల కొరతను నివారించండి

## డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య

సింగరేణి వ్యాప్తంగా అన్ని ఆసుపత్రులలో మందుల కొరత మరియు ఇతర సమస్యల పైన వినతి పత్రం ఇవ్వడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య పేర్కొన్నారు.



# గాలి వాన బీభత్సం

## తడిసిన 5 క్వింటాళ్ల బియ్యం

జూలూరుపాడు మండలంలో శనివారం సాయంత్రం గాలివాన సృష్టించిన బీభత్సానికి వీరభద్రాపురం గ్రామానికి చెందిన, కల్తి శ్రీను ఇంటి రేకులు లేచిపోయాయి. సుమారు 5 క్వింటాళ్ల బియ్యం తడిసిపోయాయని, కరెంటు వైర్లు తెగిపోయి, టీవీ కాలిపోయిందని, బాధితుడు కల్తి శ్రీను ఆవేదన వ్యక్తం చేశాడు.

03



09

# రాజీవ్ స్వగృహ ఫ్లాట్లు విక్రయానికి సిద్ధం

## హౌసింగ్ బోర్డు ప్లాట్లకు ఓపెన్ వేలం

రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం అవసరమైన నిధుల సమీకరణకు ఒక కీలక మెట్టు వేసింది ప్రభుత్వం. గృహనిర్మాణ శాఖ కార్యదర్శి డాక్టర్ జ్యోతిబుద్ధ ప్రకాశ్, హౌసింగ్ బోర్డు కమిషనర్ వీపీ గౌతం సిద్ధం చేసిన ప్రతిపాదనలకు సంబంధించి, నిధుల సమీకరణలపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఈ నెల 20వ తేదీన అధికారిక నోటిఫికేషన్ విడుదల చేయాలని నిర్ణయించారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్

భద్రాద్రి కొత్తగూడెం, మహా


## ముస్లిం మైనార్టీలను వెలివేసే కేంద్రం కుట్రలను తిప్పికొట్టాలి

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

ముస్లీం కుటుంబాలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన కూనంనేని

త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని సిపిఐ రాష్ట్ర కార్య దర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని శనివారం పట్టణ పరిధిలోని బొడగుట్ట ఈద్గా మైదానంలో జరిగిన ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. ముస్లీం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.





# మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పిద్దాం

## వాగోడ్డు తండ గ్రామంలో బడిబాట కార్యక్రమం



**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం గోల్యా తండ పంచాయతి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వాగొడ్డు తండ ఉపాధ్యాయులు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట రెండవ రోజు లో బాగంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల కోసం జూన్ 6 నుంచి 19వ తేదీ వరకు ఆచార్య జయశంకర్ బడిబాట నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశానుసారం మన ఊరు మన బడి లో బడి ఈడు పిల్లలందరిని మన ఊరి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి అని , ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు గురించి విలువలతో కూడిన విద్యాబోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, రెండు జతల స్కూల్ యూనిఫాం, సన్న బియ్యం తో రుచికరమైన వారానికి మూడు సార్లు కోడి గుడ్డుతో మధ్యాహ్నం భోజనం , రాగి జావ రోజు విడిచి రోజు , ఎస్సీ, ఎస్టీలకు, బీసీ లకు మైనారిటీలకు స్కాలర్షిప్ సౌకర్యాలు , సుశిక్షితులైన ఉపాధ్యాయ భోధన , నిరంతర సమగ్ర మూల్యంకనం, గ్రంథాలయం, విద్యార్థులపై వ్యక్తిగత పర్యవేక్షణ , వత్తిడి లేని విద్యా భోధన , ప్రతి నెల మూడవ శనివారం తల్లిదండ్రులతో సమావేశం, యోగా, ధ్యానము, స్వేచ్ఛ పాఠశాల - హరిత హారం కార్య క్రమములు,విద్యార్థులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు ఇన్ని సదుపాయాలు మన తెలంగాణ ప్రభుత్వ అందిస్తున్న సదుపాయాలు వినియోగిం చుకోవాలని కావున బడి ఈడు పిల్లలను మన ఊరి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని రెండవ రోజు బడిబాట ఇంటింటా ప్రచారం చేస్తూ కొత్త అడ్మిషన్ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు భూక్య వీరన్న మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. నాణ్యమైన విద్య అందుతుందని, ఆర్థిక భారం తగ్గుతుందని చెప్పారు. తెలంగాణ దివ్యాంగ ప్రభుత్వ ఉద్యోగ , ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ లక్ష్మా మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని , ప్రభుత్వ బడులను కాపాడాలని, విద్యార్థులకు నోట్ పుస్తకాలు, వర్క్ బుక్ లు ఉచితంగా అందిస్తున్నారని, విద్యార్థుల సమగ్ర వీకాశానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడతాయని అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్స్ ఉన్నారని తల్లిదండ్రులకు తెలియజేసి , ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం అని , తల్లిదండ్రుల ఆశలను ప్రైవేట్ విధ్యవ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని , చదువల నాణ్యతలో ప్రభుత్వ,ప్రైవేట్ మధ్య వృత్యాసం లేదని మన ఊరి ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పించాలని , పిల్లల మానసిక ఆరోగ్యనికి , వ్యక్తిత్వ వికాసానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు గోళ్య , శ్రీను ,శైలు ,సరిత , జ్యోతి , పూజ, చరణ్ పాల్గొన్నారు.

## సంక్షేమమైనా... సహాయమైనా పొంగులేటి ముందంజ



**రూరల్ - మహా:** సంక్షేమమైనా... సహాయమైనా అందించడంలో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముందంజలో ఉంటారని ఆయన క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని బారుగూడెం, గొల్లగూడెం, ఏదులాపురం, వరంగల్ క్రాస్ రోడ్డు, మద్దులపల్లి, జలగంనగర్, నాయుడుపేట, కేబీఆర్ నగర్, రాజీవ్ గృహకల్ప, రెడ్డిపల్లి, ముత్తగూడెం ప్రాంతాల్లో ఇటీవల మృతి చెందిన 20మంది వ్యక్తుల కుటుంబాలను ఓదార్చి పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున ఒక్కో కుటుంబానికి రూ. 10వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... మంత్రిగా ఒకవైపు ప్రభుత్వం తరుపున సంక్షేమ కార్యక్రమాలను ప్రజల దరిచేర్చుతూనే... ఇంకోవైపు తన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నారని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లోనూ ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, బాణోతు కిశోర్, భూక్యా సురేష్ నాయక్, బండి జగదీశ్, అజ్మీరా అశోక్ నాయక్, వెంపటి రవి, తమ్మినేని నవీన్, కందుకూరు వెంకట నారాయణ, యాకుబ్, తిప్పిరెడ్డి వీరా రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మహేశ్ , బానోతు దివ్య తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు బారుగూడెంలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఫెలోసిస్ పాస్టర్స్ నూతన కమిటీ ఎన్నిక

**టేకులపల్లి - మహా :** పాస్టర్ ఫెలోసిస్ సమావేశం పాస్టర్ పుష్పరాజ్ చర్చిలో నిర్వహించారు ఈ సమావేశంలో పాత కమిటీని రద్దుచేసి నూతన కమిటీ ని ఎన్నుకున్నారు నూతన కమిటీ అధ్యక్షుడు పాస్టర్ జి రాజురామ్ చందర్ నాయక్, జనరల్ సెక్రెటరీ తవుడోజు బోయజ్, వైస్ ప్రెసిడెంట్ ఉండం నరేష్, జాయింట్ సెక్రెటరీ ఎం మార్క్, కోశాధికారి పాస్టర్ జి తిమోతి, కార్యవర్గ సభ్యులు పాస్టర్ బి అబ్రహం, సిస్టర్ కే స్వతంత్ర, గౌరవ సలహాలుగా పాస్టర్ దావీదు, వీరిని ఎన్నుకున్నారు, మండలంలోని సంఘాలను అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు




## సబ్ స్టేషన్ పెన్సింగ్ ధ్వంసం చేసిన బాధితుడు

**టేకులపల్లి - మహా:** విద్యుత్ సబ్ స్టేషన్ స్థలం తమదని...తనను మోసం చేశారని బాధితుడు శనివారం సబ్ స్టేషన్ పెన్సింగ్ ను ధ్వంసం చేసి... స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించాడు. పోలీసులు అదుపులోకి తీసుకున్నారు..బాధితుడు కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం గ్రామానికి చెందిన ఆకుల నరసింహారావు గత 11 ఏళ్ల క్రితం గ్రామంలో నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్ కు అవసరమైన స్థలం ను ఇచ్చిన సమయంలో ఉద్యోగం ఇస్తామని చెప్పి..తరువాత మోసం చేశారని బాధితుడు ఆరోపించారు. నాలుగేళ్లగా సబ్‌స్టేషన్ లో వెట్టి చాకిరి చేయించుకుని వేతనాలు కూడ ఇవ్వలేదని...పైగా తొలిగించారని ఆరోపించారు. తనకు న్యాయం కోసం అధికారుల చుట్టూ తిరిగితే అపహస్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు: అందుకు తన భూమి ని స్వాధీనం చేసుకునేందుకు శనివారం సబ్ స్టేషన్ పెన్సింగ్ రాళ్ల ను ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు ఘటనా స్థలం కు చేరుకుని బాధితుడు ను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా బాధితుడు నరసింహారావు మాట్లాడారు...వారం రోజుల లో తనకు న్యాయం చేయకపోతే నా భూమి వరకు సబ్ స్టేషన్ లోకి వెళ్లి హద్దులు ఏర్పాటు చేసుకుంటానని హెచ్చరించారు.

# కొత్తగూడెం పట్టణంలో చైన్ స్నాచింగ్



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 7 (మహా):** కొత్తగూడెం పట్టణంలో చైన్ స్నాచింగ్ ఘటన కలకలం రేపింది. శనివారం ఉదయం సుమారు 5 గంటల సమయంలో పట్టణంలోని 27వ వార్డులోని బర్లిఫిట్ ఏరియాలో ఈ ఘటన చోటుచేసుకుంది. శ్రీపాద పద్మ అనే మహిళ, తన నివాసం ముందు పరిసరాలను శుభ్రం చేస్తుండగా ఈ దాడి జరిగింది. ద్విచక్ర వాహనంపై వచ్చిన గుర్తు తెలియని దుండగుడు ఆమెకు దగ్గరికి వచ్చి చేతిలో ఉన్న గుడ్డతో నోరు మూసి, మెడలో ఉన్న తాళిబొట్టు పుస్తెలతాడు బలవంతంగా లాక్కొని పరారయ్యాడు. ఆకస్మాత్తుగా జరిగిన ఈ దాడితో భయభ్రాంతులకు గురైన పద్మ గట్టిగా ఏడుస్తూ చుట్టుపక్కల వారికి సమాచారం అందించింది. సమాచారం అందుకున్న కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన మహిళా ఎస్సై, ఇద్దరు పోలీస్ కానిస్టేబుళ్లతో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని విచారణ ప్రారంభించారు. బాధిత మహిళ ఇచ్చిన వివరాల ఆధారంగా దొంగను గుర్తించేందుకు పోలీసులు పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఫుటేజీలు పరిశీలిస్తున్నారు. ఈ ఘటనపై ప్రజలలో ఆందోళన నెలకొంది. తెల్లవారుజామున సైతం దొంగలు ఈ తరహా నేరాలకు పాల్పడుతుండటంతో స్థానికులు భద్రతా చర్యలు ముమ్మరం చేయాలం టున్నారు. పోలీసులు నిందితుడిని పట్టుకునే దిశగా దర్యాప్తు చేపట్టి, త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# గాలి వాన బీభత్సం

## తడిసిన 5 క్వింటాళ్ల బియ్యం.. తెగిన కరెంటు వైర్లు

**జూలూరుపాడు, జూన్ 7 (మహా):** జూలూరుపాడు మండలంలో శనివారం సాయంత్రం గాలివాన సృష్టించిన బీభత్సానికి వీరభద్రాపురం గ్రామానికి చెందిన, కల్తి శ్రీను ఇంటి రేకులు లేచిపోయాయి. సుమారు 5 క్వింటాళ్ల బియ్యం తడిసిపోయాయని, కరెంటు వైర్లు తెగిపోయి, టీవీ కాలిపోయిందని, బాధితుడు కల్తి శ్రీను ఆవేదన వ్యక్తం చేశాడు. మొత్తం మీద లక్ష రూపాయలకు పైగా ఆస్తినష్టం సంభవించిందని ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని బాధిత కుటుంబం అధికారులకు విజ్ఞప్తి చేసింది. మండల కేంద్రమైన జూలూరుపాడులో పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఖమ్మం భద్రాచలం ప్రధాన రహదారి జూలూరుపాడు పడమటి నర్సాపురం మధ్యలో గాలి దుమారం భీభత్సానికి పెద్ద, పెద్ద వృక్షాలు రహదారికు అడ్డంగా కూలిపోవడంతో, భారీ ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. సూరారం గ్రామంలో పలు ఇండ్ల రేకులు గాలి ధాటికి ఎగిరిపోయాయి. గ్రామ సమీపంలో నిర్మించిన కోళ్ల ఫారం ఉప్పకూలిపోయింది. విద్యుత్ స్తంభాలు ఒరిగిపోవడం, విద్యుత్ లైన్లు ఎక్కడికక్కడ తెగిపోవడంతో, సుమారు మూడు గంటల పాటు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. విద్యుత్ శాఖ వారు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టి విద్యుత్తును పునరుద్ధరించారు.

# గౌడ ఆత్మీయ సమ్మేళనంకు తరలిరావాలి



**నేలకొండపల్లి, జూన్ 7 మహా:** ఈ నెల 9 ఖమ్మం లో జరిగే గౌడ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం కు అధిక సంఖ్యలో తరలిరావాలని గోపా జిల్లా అధ్యక్షుడు బొల్లికొండ శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. మండలం లోని నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం, బైరవునిపల్లి తదితర గ్రామాలలో శనివారం కరప్రతాల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా నేలకొండపల్లి లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.. ఈ నెల 9 న రఘునాధపాలెం లో గౌడ కమ్యూనిటీ హాలు నిర్మాణం కు శంఖుస్థాపన ' చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కు టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్కుమార్, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తదితరులు –హజరువుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ను విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకర సమావేశంలో సంఘం రాష్ట్ర నాయకులు తిరుమలరావు, కాసాని నాగేశ్వరరావు, జెర్రిపోతుల సత్యనారాయణ, బొలగాని శ్రీనివాస్, పోలంపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# త్యాగానికి.. సామరస్యానికి ప్రతీక బక్రీద్

## కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 7 (మహా):** త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని శనివారం పట్టణ పరిధిలోని బొడగుట్ట ఈద్గా మైదానంలో జరిగిన ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. ముస్లీం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారత దేశంలో అన్ని పండుగలకు కులమతాలకతీతంగా జరుపుకోవడం హర్షణీయమన్నారు. రాగద్వేశాలు వీడనాడి ప్రతి ఒక్కరు సామరస్యా భావాలతో కలిసి మెలిసి జీవించాలని తద్వారా సమాజంలో శాంతిని నెలకొల్పాలన్నారు. పేద, ధనిక తారతమ్యం లేకుండా పండుగ ఉత్సవాలను అందరూ జరుపుకోవాలని, పండుగలు జరుపుకునే స్థితిలో లేని పేదలకు తమవంతు కర్తవ్యంగా తోడ్పాటును అందించి పండుగ వేడుకల్లో భాగస్వామ్యం చేయడం అభినందనీయమన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ ముస్లిం మైనార్టీలను దేశద్రోహులుగా ముద్రిస్తూ వెలివేసే కుట్రలకు పాల్పడుతోందన్నారు.ముస్లిం వ్యతిరేఖ చట్టాలను తీసుకువస్తూ ముస్లిం మైనార్టీలను ముప్పుతిప్పలు పెడుతోందన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి పబ్బంగడుపుకునే నీచ రాజకీయాలకు పాల్పడుతోందని, ఈ కుయుక్తులను కలిసికట్టుగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సబ్ డివిజన్ పోలీస్ అధికారి రహమాన్, మైనార్టీ సంఘాల రాష్ట్ర నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి, నాయకులు వాసిరెడ్డి మురళి, అన్వర్ అలీ, అమీర్ ఖాద్రి, అయుబ్, ఇస్మాయిల్ ఖాన్, అబ్దుల్ రబ్, ఆబిద్ హుస్సేన్, కరీం పాషా, జావేద్, తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**మధిర, మహా:** మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వివిధ వైద్యశాలలలో చికిత్స చేయించుకుని ఆర్థిక స్తోమత రిత్యా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ లబ్ధిదారులకు



పంపిణీ చేశారు మధిర, అలీ నాగారం , ఖమ్మంపాడు, కృష్ణాపురం, మహాదేవపురం, సిరిపురం, సిద్దినేని గూడెం, గ్రామాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు 8,49,000 రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శర వేగంగా పూర్తి చేసుకోవాలి



**నేలకొండపల్లి, జూన్ 7 మహా:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేసుకోవాలని నేలకొండపల్లి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్లు వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్నలు సూచించారు. మండలం కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు శనివారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు...కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతనే పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చొరవ తో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇళ్ల ను మంజూరు చేస్తారని తెలిపారు. పదేళ్లలో ఒక్క ఇల్లు కూడ ఇవ్వలేని బీఆర్ఎస్. నాయకులకు మాట్లాడే అర్హత లేదని అన్నారు. రాష్ట్రం ను అప్పుల పాలు, చేసి వెళ్లితే... ఏడాదిలోనే ప్రగతి చేసి చూపించామని పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసి తీరుతామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం నిరంతరం జరిగే ప్రక్రియ అన్నారు. అర్హత ఉన్న ప్రతీ . పేదోడికి ఇంటిని మంజూరు చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటి సభ్యులు సుభాన్, దేవాలయం చైర్మన్ కనమర్లపూడి రమేష్, జెర్రిపోతుల సత్యనారాయణ, లక్కం ఏడుకొండలు, జెర్రిపోతుల అంజిని, కుక్కల హనుమంతరావు, కడియాల నరేష్, జాన్రెడ్డి, అనంతు సత్యనారాయణ, మల్లయ్య, నాగరాజు, సామాల కోటేశ్వరరావు, ఐతనబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బాలిక అత్యాచార ఘటనను ఖండించిన గోపీ



**చింతకాని,జూన్7(మహా):** చింతకాని మండలం, పరిధి లో గత కొన్ని రోజులుగా గుర్తు తెలియని వ్యక్తులు గ్రామంలోని మసీదులో సమావేశాలు జరుపుకుంటున్నారని ఈ సందర్భంగా వారి అవసరాల కోసం పాల తీసుకురావటం కోసం ఒక ఇంట్లోకి వెళ్లిన యువకుడు ఇంట్లో తల్లిదండ్రులు ఎవరు లేకపోవడంతో ఒంటరిగా ఉన్న మైనర్ బాలికపై అత్యాచార ప్రయత్నం చేయడంతో ఆ బాలిక గట్టిగా కేకలు వేయగా చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామస్తులు వచ్చి ఆ దుండగుడికి దేహశుద్ధి చేశారు వెంటనే పోలీసులకు అప్పజెప్పడం జరిగింది ఈ ఘటనపై బిజెపి మండల నాయకులు స్పందిస్తూ వైరా సిఐ సాగర్ తో మాట్లాడారు, అత్యాచార యత్నానికి పాల్పడిన యువకుడికి తగిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో గుర్తుతెలియని వ్యక్తులు అనేకమంది తిరుగుతున్నట్లుగా సమాచారం ఉందని గ్రామస్తులు తెలియజేశారని ఈ విషయాలను పరిశీలించాలని మరోసారి ఇలాంటి ఘటన చేయాలంటేనే భయపడేలా తగిన కఠిన కారాగార శిక్షలు విధించాలని, కొదమూరు , వందనం మరియు చింతకాని మండల పరిసర గ్రామాలలో ఇతర దేశాల నుంచి ఇతర రాష్ట్రాల నుంచి గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి మసీదుల్లో మదర్సాల్లో మత ప్రచారాలు చేస్తూ, యువకులకు అసాంఘిక కార్యాకలాపాలు నేర్పిస్తూ దేశం మీద హిందూ మతంపై విద్వేషాలు రెచ్చగొడుతూ విధ్వంసకరమైన శక్తులగా తయారు చేస్తున్నారని వారిని గుర్తించి వారిని తరిమి కొట్టాలని ఈ విషయాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరావు మరియు జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకువెళ్లి తద్వారా భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు తమిళనాడు మరియు కర్ణాటక రాష్ట్రాల సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారి దృష్టికి,రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి, మరియు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుంది. ఈ గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తున్నటువంటి వారి వివరాలను వారి ఆధార్ కార్డులను పరిశీలించాలని వారు స్థానికులు కాదని ఆ గ్రామస్తులు అందరూ చెప్తున్నారు అని తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ నాయకులు కోరారు. లేనియెడల భారతీయ జనతా పార్టీ తరఫున బాలిక కుటుంబానికి న్యాయం జరిగేలా మేము పోరాడుతామని డిమాండ్ చేస్తున్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్**




**ఖమ్మం సిటీ, మహా:** గత 30 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణం సోమవారం రోజున శంకుస్థాపన కార్యక్రమంతో ఖమ్మం జిల్లా గౌడ కులస్తుల కల నెరవేరబోతుందని మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్ అన్నారు. శనివారం తుమ్మల క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బాలసాని మాట్లాడుతూ. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు రఘునాథ్ పాలెం సబ్ స్టేషన్ ఎదురుగా గౌడ ఆత్మ గౌరవ సభ నిర్వహిస్తున్నామని ఆ సభకు ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్, గోపా అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని కావున ఖమ్మం జిల్లాలో ఉన్న గౌడ, గోపా, కల్లుగీత కార్మిక సంఘం, గీత పారిశ్రామిక సహకార సంఘాలు, సభ రాజకీయాలకతీతంగా కొనసాగుతుందని కావున బాంధవులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ భవన నిర్మాణానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి ఎనలేనిదని ఈ సందర్భంగా అన్నారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఒక్క సంవత్సరంలోనే కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. పొన్నెకల్లు నుంచి రఘునాధపాలెం వరకు ర్యాలీ కొనసాగుతుందని , సభ స్థల ఏర్పాట్లు అన్ని పూర్తి కాబడ్డాయని, కావున గౌడ సోదరులు ర్యాలీలో పాల్గొని మంత్రులకు ఘన స్వాగతం పలకాలన్నారు. గతంలో ప్రభుత్వం దాన్వాయిగూడెంలో ఈత చెట్లు పెంచుకునేందుకు 5 ఎకరాల స్థలం కేటాయించిందని దాని ద్వారా వచ్చే కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘాలకు కేటాయించామన్నారు. తెలంగాణ ప్రభుత్వం గౌడుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, గోపా జిల్లా అధ్యక్షులు డాక్టర్ బొల్లి కొండ శ్రీనివాసరావు గౌడ్, ప్రధాన కార్యదర్శి బొలగాని శ్రీనివాసరావు గౌడ్, మార్కం లింగయ్య గౌడ్ , అంబాల వెంకటేశ్వర్లు గౌడ్ ,మహిళా అధ్యక్షురాలు ఊర్మిళ గౌడ్, గోపా గౌరవ అధ్యక్షులు గుడిద శ్రీనివాసరావు గౌడ్, కల్లు గీత కార్మిక సంఘం నాయకులు బోడ పట్ల సుదర్శన్ గౌడ్, కోసూరి శీను గౌడ్ గౌడ్, మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వరరావు గౌడ్, పట్టణ అధ్యక్షుడు వాసు గౌడ్, సింగం జనార్దన్ గౌడ్, రడం సురేష్ గౌడ్, కప్పల మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ పోలీస్ ఆఫీసర్‌గా ఉదయ్

**ఐపీఎస్ ఉదయ్ కుమార్ రెడ్డి పదవీ విరమణ సభలో ఖమ్మం సీపీ సునీల్ దత్**

**నేలకొండపల్లి, జూన్ 7 మహా:** ఐపీఎస్ చేసి పదవీ విరమణ పొందిన దేవరపల్లి ఉదయ్కుమార్రెడ్డి పని చేసిన ప్రతీ చోట ఉత్తమ అధికారి గా గుర్తింపు పొందారని ఖమ్మం సీపీ సునీల్త్ అన్నారు. మెదక్ ఎస్పీ గా పదవి విరమణ పొందిన ఉదయకు మార్రెడ్డి కి తన సొంత గ్రామమైన ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని రామచంద్రాపురం గ్రామంకు తొలి సారిగా శనివారం వచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఘన స్వాగతం, పలికారు. కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మానం కు సీపీ ముఖ్య అతిధిగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఉద -య్కుమార్రెడ్డి తో నాకు ప్రత్యేక అనుబంధం ఉందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన దానికి పరిగా న్యాయం చేశారని అన్నారు. పనివిషయంలో మంచి అధికారిగా ప్రశంసలు పొందారని అన్నారు. అనేక స్థాయిలో పోస్టింగ్లు చేశారని అన్నారు. ఇన్ని రోజులు కుటుంబంకు దూరంగా ఉండాల్సి వచ్చిందని...ఇక నుంచి కుటుంబంతో పాటు గ్రామస్తులతో కలిసి ఉండొచ్చునని అన్నారు. ప్రభుత్వం ఉద్యోగం చేసి పదవీ విరమణ పొందిన వారికి సమాజం పై అవగాహాన ఉంటుందని అన్నారు. ఉద్యోగ అనంరతం సేవ చేయటంకు సరైన అవకాశం ఉందని అన్నారు. ఓ చిన్న గ్రామంలో ఇంత మంది విశ్రాంతి ఉద్యోగులు ఉన్నారంటే ..ఈ గ్రామం చదువుకు ప్రాధాన్యత ఇస్తున్నారని అర్ధమైందని అన్నారు. ఈ కార్యక్రమం కు తనను అహ్వానించి నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఉదయ్కుమా ర్రెడ్డితో పాటు, గ్రామంలో పదవీ విరమణ పొందిన 36 మందికి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన శ్యాంప్రసాద్, శివసామిరెడ్డి, లక్ష్మయ్య, ఎల్. వెంకట్రామిరెడ్డి, గ్రామ పెద్దలు లంకెల మస్తాన్రెడ్డి, పల్లెబో యిన లక్ష్మినారాయణ, పల్లెబోయిన నాగేశ్వరరావు, జడ వెంకటేశ్వర్లు, బైరం సుందర్ పాల్గొన్నారు.

మహా పత్రిక
ann తెలుగు

# సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో మందుల కొరతను నివారించండి

## డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య

**ఇల్లెందు, మహా:** సింగరేణి వ్యాప్తంగా అన్ని ఆసుపత్రులలో మందుల కొరత మరియు ఇతర సమస్యల పైన వినతి పత్రం ఇవ్వడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య పేర్కొన్నారు. ఇల్లందు ఏరియా హాస్పిటల్ ఇంచార్జి లో డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శారదా కు పలు సమస్యల తో కూడిన వినతి పత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి లో పని చేస్తున్న కార్మికుల కు, రిటైర్డ్ ఉద్యోగులకు మెడిసిన్స్ సరిపడా ఇవ్వలేని పరిస్థితి లో సింగరేణి యాజమాన్యం ఉందని ఆయన ఆరోపించారు. కార్మికులు కష్టపడి బొగ్గు ఉత్పత్తి తీస్తూ కంపెనీకి వేల కోట్ల రూపాయలు లాభాలు తీసుకువస్తే యాజమాన్యం సంస్థ అభివృద్ధి కోసం, కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వానికి దారాదత్తం చేస్తుందని ఆయన ఆరోపించారు. యాజమాన్యం సింగరేణి ఆసుపత్రుల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల ఆసుపత్రుల వైద్యాధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా సింగరేణి కార్మికులు ప్రతికూల వాతావరణంలో గనులలో పని చేస్తూ అనారోగ్యలకు గురవుతున్నారని, వారితో పాటు రిటైర్డ్ కార్మికులకు సిపిఎంఆర్ఎస్ స్కీం క్రింద వైద్య సౌకర్యాలు అందించే ఒప్పందం ఉందని, దానిని అమలు చేయాల్సిన బాధ్యత యాజమాన్యం కు ఉందని ఆయన అన్నారు. సింగరేణి వ్యాప్తంగా అన్నీ ఏరియా ఆసుపత్రులలో నెలకోసారి బీపీ, షుగర్, గుండె సంబంధిత సమస్యలు, కీళ్ల నొప్పులు వంటి



దీర్ఘకాలిక వ్యాధులకు మందుల కోసం 60 యేళ్ళ వయసు పైబడిన రిటైర్డ్ కార్మికులు 100-200 కిలోమీటర్ల దూరం ప్రయాణించి సింగరేణి ఆసుపత్రులకు రావడం వలన ఆర్థిక, శారీరక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున కరీంనగర్, వరంగల్, హైదరాబాద్ ల లోని సింగరేణి రిఫరల్ ఆసుపత్రులలో మందులు అందించే సౌకర్యం కల్పించాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తుందని ఆయన అన్నారు. గతంలో నెల రోజులకు సరిపడా మందులు ఇచ్చేవారని , కానీ ఇప్పుడు కేవలం వారం లేదా పది రోజులకు సరిపడే మందులు అందిస్తున్నారని, ఎందుకని సదరు విశ్రాంత కార్మికులు ప్రశ్నిస్తే "మందుల కొరత" వల్ల అని సంబంధిత ఆసుపత్రులలో పని చేసే సిబ్బంది సమాధానం చెబుతున్నారని ఆయన అన్నారు. ఈ మందుల కొరతకు అధికారుల అలసత్వమే కారణమని , వెంటనే అట్టి మందుల కొరతను తీర్చి అన్నీ ఏరియా ఆసుపత్రులలో కనీసం రెండు నెలలకు సరిపడా మందులు స్టాక్ ఉండేలా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా కొత్తగూడెం మెయిన్ హాస్పటల్ తో పాటుగా ఇల్లందు ఏరియాల్లో ఖాళీగా ఉన్న రేడియాలజిస్ట్, 175 టెక్నికల్ స్టాఫ్, ఆప్తమాలజీ, ఎక్స్-రే పోస్టులు భర్తీ చేయాల్సి వుందని , అట్టి ఖాళీలను వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.సింగరేణి కార్మికులకు, విశ్రాంత కార్మికులను వ్యయ ప్రయాసలకు గురి చేయకుండా కార్మికుల హక్కుల అమలులో నిర్లక్ష్యం వహించకుండా వినతి పత్రం లో పేర్కొన్న డిమాండ్ లను ఎమర్జెన్సీ అవసరాల కింద గుర్తించి యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఇల్లందు బ్రాంచి ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, ప్రసాద్ రెడ్డి హస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో బక్రీద్



**కామేపల్లి, మహా:** బక్రీదు పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రమైన కామేపల్లి తో పాటు, మండల పరిధిలోని పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు ఈద్గాలలో పండుగ ప్రత్యేక నమాజులు చేశారు. అనంతరం ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ, పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత గురువులు పండుగ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ముస్లిం సోదరులు, చిన్నారులు పాల్గొన్నారు.

# ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే ప్రధమ కర్తవ్యం

**ఖమ్మం సిటీ, మహా:** మనిషి తన జీవితంలో ఆనందంగా జీవితం కొనసాగించడానికి ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే ప్రధమ కర్తవ్యంగా ఉండాల్సిన అవసరం వుంది అని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం మంచికంటి భవన్ లో పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, బోడేపూడి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన బిపి, షుగర్ మెడికల్ క్యాంపు విజయవంతం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆధునిక కాలంలో మానవుడు తన అవసరాల కోసం సంపాదన ధ్యాసలో పడి తన ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యంగా వుండటం వల్ల చిన్న వయసులోనే చాలా పెద్ద అనారోగ్య సమస్యలతో బారిన పడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. అనారోగ్యం వచ్చిన తర్వాత ఎంత డబ్బులు పెట్టినా ఒకసారి ప్రాణం దక్కదని, చిన్నప్పుడు నుంచి ప్రతి మనిషి వ్యాయామం చేయడంతో పాటు రెగ్యులర్ గా వైద్య పరీక్షలు చేయించుకోవాలి అని సూచించారు. ప్రతి నెల నెలా తప్పకుండా నిర్వహిస్తున్న ఈ మెడికల్ క్యాంపు జిల్లా ప్రజలకు బాగా ఉపయోగకరంగా వుంది అని కొనియాడారు. గత ఎనిమిది సంవత్సరాలుగా బిపి షుగర్ పేషెంట్లకు ఉచిత సేవలు అందించడం గొప్ప విషయం అని తన వంతు సహకారం అందిస్తామని చెప్పారు. రాబోయే కాలంలో ఈ మెడికల్ క్యాంపు సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రముఖ డాక్టర్లు అళనే ప్రవీణ్ కుమార్ , యాలమూడి వినిషా , యాలమూడి వినోద్, సి భారవి, కొల్లి అనుదీప్, జి రాజేష్, జెట్ల రంగారావు, పిల్లలమర్రి సుబ్బారావు , పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు వై శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, శివనారయణ, అఫ్జల్ , రామారావు, పి వాసు, వాసిరెడ్డి వీరభద్రం , నాగేశ్వరరావు, భద్రం, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు




# మైనారిటీ గురుకులంలో చేరండి

**ఇల్లెందు, మహా:** ఇల్లందు పట్టణం లోని తెలంగాణ మైనారిటీ పాఠశాల, కళాశాలలో 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో మైనారిటీ, నాన్ మైనారిటీ కి ఎంపీసీ, బైపీసీ లో అడ్మిషన్స్ జరుగుతున్నాయి అని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసు కోవాలనీ ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు.బక్రీద్ సందర్భంగా,బక్రీద్ పర్వదిన రోజున ఈద్గా లో ఎమ్మెల్యే కోరం కనకయ్య ముస్లిం మత పెద్దలు కలిసి ప్రతి పేద, మధ్య తరగతి వాళ్ళు ఇలాంటి మంచి అవకాశాన్ని అర్హులు అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత విద్య, ఇంగ్లీష్ మీడియం, ఉచిత హాస్టల్, కార్పొరేట్ కంటే దీటుగా అధ్యాపకులు, మంచి రిజల్ట్ ఇస్తున్న మైనారిటీ గురుకులంలో చేరాలని అన్నారు.



మహా పత్రిక
ANN తెలుగు

# వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వెంటనే అమలు చేయాలి

**ఇల్లెందు ,మహా:** ఇల్లందు మండల కేంద్రంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మికులతో భారీ ప్రదర్శనను నిర్వహించి భగత్ సింగ్ సెంటర్ వద్ద జరిగిన సభకు అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం( ఏ ఐ పి కే ఎం ఎస్) ఇల్లందు మండల అధ్యక్షులు ఇస్లావత్ కోటేష్ అధ్యక్షత వహించగా జిల్లా అధ్యక్షులు నాయిని రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంచేపట్టినముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ కూలీలందరికీ సంవత్సరానికి 12,000 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇచ్చి ఆదుకుంటానని ఆరు గ్యారెంటీలో భాగంగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న ప్పటికీ అమలుకు నోచుకో వడంలేదన్నారు. ఈపథకాన్నిఅట్టకెక్కించడానికి ఉపాధి హామీ పనికి వెళ్లేవారికిసంవత్సరానికి 20 రోజులకు వెళ్లి ఉండాలని షరతులు పెట్టడం శోచనీయం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ నిర్వీర్యం చేసే విధంగా తక్కువ బడ్జెట్ కేటాయిస్తూ కనీస వేతన చట్టాన్ని అనుగుణంగా కూలీ అందివ్వడం లేదు రోజు కూలి 180 నుంచి 230 రూపాయలు కూలి కూడా రావడం లేదు చేసిన కూలి బకాయిలు, కోట్లలో రావాల్సి ఉన్నాయి. ఉపాధి పనిలో కూడా విపరీతమైన అవినీతి దోపిడిని కూలీలు ఎదుర్కొంటున్నారు కష్టం మునుగుతున్నారు గత బిఆర్ఎస్ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి చేతులు దులుపుకున్నాడు ధనిక రాష్ట్రంగా నెంబర్ వన్ రాష్ట్రంగా ఉన్న తెలంగాణలో ఆనాటి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు వ్యవసాయ కూలీలకు చేసింది శూన్యమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు బురద జల్లుకోవడంలో సరిపోతుంది. కూలీల పట్ల ఏమాత్రం ఆలోచన చేయలేదు తెలంగాణలో 60 లక్షలు దేశవ్యాప్తంగా 14 కోట్ల పైగా వ్యవసాయ కూలీలను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి ఉందని తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన హామీ ఎలాంటి షర్తులు లేకుండా వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12,000 వెంటనే అమలు చేయాలి నేటి వరకు ఇవ్వాల్సిన 18000 ప్రతికూలికి అకౌంట్లో వేయాలి గ్రామసభలు ఏర్పాటు చేసి వ్యవసాయ కూలీలను గుర్తించి కూలీ చేసే వారికి ప్రత్యేకంగా ఐడి కార్డులను ఇవ్వాలి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎన్ఆర్ఈజీఎస్ సంవత్సరానికి 12 లక్షల కోట్లు కేటాయించి రోజు కూలి 600 ఇవ్వాలి వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతన చట్టని అమలు చేయాలి వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అన్ని రకాల జబ్బులకు నాణ్యమైన వైద్యం అందించాలి కూలీలుగా గుర్తించిన వారికి ప్రమాద భీమా జీవిత భీమా పథకాన్ని వర్తింపచేయాలి బీడీ గీత చేనేత కార్మికులకు సంవత్స రానికి 24 వేల పెన్షన్ గా వ్యవసాయ కూలీలకు కూడా ఇవ్వాలి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీ మేరకు బీడీ గీత చేనేత వృద్ధులకు సంవత్సరానికి 48 వేల రూపాయలు ఇస్తానని ప్రకటించాడు వీటితోపాటు కూలీలకు కూడా పెంచాలనీ. ఏఐపీకే ఎంఎస్ డిమాండ్ చేస్తా ఉందనీ వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తనకం సత్యం .అజ్మీర రాంజీ గూగుల్ బద్రు.అజ్మీర పాపన్న భూక్య పాష .మోడం రాంబాబు తేలే లక్ష్మయ్య . గూగుతు వినో వినోద్. కోడి కృష్ణ .బుర్ర లక్ష్మయ్య భూక్య శీను. అజ్మీ అజ్మేరా సీతారాం పి వై ఎల్ మండల కార్యదర్శి శాంతారావు,ధరావత్ దేవా శంకర్ తదితరులు పాల్గొన్నారు

# నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలు

## ముఖ్యఅతిథిగా హాజరుకానున్న డిప్యూటీ సీఎం



**మధిర , మహా:** మధిర నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. 1970లో ప్రారంభమైన ఈ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం వరకు సుమారు 15 వేల మంది విద్యనుభ్యసించారని, ఈ కళాశాలలో విద్యను అభ్యసించిన అనేకమంది వివిధ రంగాల్లో ఉన్నత స్థితికి ఎదిగి ప్రపంచంలోని పలు దేశాల్లో స్థిరపడి ఉన్నారు. అలాగే అనేకమంది సీనియర్ సిటిజెన్లుగా ఈ ప్రాంతంలో ఉన్నవారు వారి పిల్లలు మూడో తరం వారు ఉన్నత రంగాల్లో స్థిరపడడం ఈ కళాశాల గొప్పతనంగా చెప్పుకుంటారు. ఇటీవలే డిప్యూటీ సీఎం ఈ కళాశాల పునర్నిర్మాణానికి మౌలిక వసతుల కల్పనకు సుమారు 20 కోట్ల రూపాయలను మంజూరు చేయడం ఆ మేరకు నిర్మాణ పనులు ప్రారంభం కావడం తెలిసిందే. మధిర ప్రాంతం అవిభాజ్య వరంగల్ జిల్లాలో తాలూకా కేంద్రంగా ఉన్న సమయంలో విద్యా రంగానికి హబ్ గా ఉండగా మధిర సిరిపురం జూనియర్ కళాశాలలు ఉన్నత విద్యారంగానికి మార్గదర్శక పాత్ర నిర్వహించాయి. 2000 సంవత్సరం వరకు ఒక వెలుగు వెలిగిన ఇంటర్ విద్యారంగం ప్రైవేటు విద్యాసంస్థల ఏర్పాటుతో ఏడాదికి ఏడాది తిరోగమన దిశలో విద్యార్థుల ప్రవేశాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ ఏర్పడిన తర్వాత ప్రభుత్వ రంగ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తాం అన్న హామీలో భాగంగా మధిర నియోజకవర్గం లో గత ప్రాబవాన్ని తిరిగి విద్యారంగంలో మధిరకు సుస్థిర స్థానాన్ని కల్పించే దిశగా ఇంటిగ్రేటెడ్ కళాశాలలో విద్యాసంస్థలు ఏర్పాటుకు అలాగే ఈ ప్రాంతంలో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషి చేస్తామని ఎన్నికల హామీలు భాగంగా ఆ దిశగా అడుగులు వేయడం ఈ ప్రాంత పేద మధ్యతరగతి వర్గాలకు ఆనందాన్ని ఇచ్చే అంశంగా మారింది. ఈ క్రమంలో మధిర జూనియర్ కళాశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలు నిర్వహిస్తూ ప్రభుత్వానికి పూర్వ విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపుతున్న దిశగా కార్యక్రమాన్ని రూపకల్పన చేయడం జరిగినట్లు నిర్వాహక పూర్వ విద్యార్థుల కమిటీ వెల్లడించింది. అంగరంగ వైభవంగా 1970 నుండి నేటి వరకు విద్యార్థులుగా ఉన్న ప్రతి బ్యాచ్ లోని వారిని సాదరంగా ఆహ్వానించే విధంగా గడిచిన మూడు నెలలుగా కమిటీ ప్రణాళికలతో ఏర్పాట్లను పూర్తి చేసింది. ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు అనేకమంది ఆర్థిక సామాజిక రంగాలలో సమాజంలో ఉన్నతంగా ఉండడం ద్వారా రానున్న రోజుల్లో ప్రభుత్వం చేపడుతున్న ఎడ్యుకేషన్ హబ్ సంకల్పం లో వారి భాగస్వామ్యం ఉండే అవకాశం ఉండనున్నట్లు పరోక్షంగా వారు పేర్కొనడం భవిష్యత్ తరాలకు మధిర విద్యారంగంలో మరో మైలురాయిగా నిలిచేందుకు దోహదపడనున్నందుకు సంకేతంగా ఉత్సవాలు జరగనున్నాయని చెప్పవచ్చు. పెద్ద ఎత్తున ఏర్పాట్లతో పాటు ఆహ్వానాల నేపథ్యంలో భారీగా కళాశాల పూర్వ విద్యార్థులు, ఈ వేడుకలకు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు.

# బైక్‌ను ఢీ కొట్టిన కోళ్ల వ్యాన్

**సత్తుపల్లి,మహా:** ఖమ్మం జిల్లా వేంసూరు మండలంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతిచెందారు. భరణిపాడు గ్రామానికి చెందిన మల్లెపూల సాత్విక్ (22), సూరటి జగదీష్ (21), విస్సంపల్లి జస్వంత్ అనే ముగ్గురు స్నేహితులు బైక్‌పై మర్లపాడు గ్రామానికి క్రికెట్ ఆడేందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో మర్లపాడు సమీపంలో దుద్దిపూడి వైపు వెళ్తున్న కోళ్ల వ్యాన్ బైక్‌ను బలంగా ఢీ కొట్టింది. దీంతో ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలు కాగా, సాత్విక్ సంఘటనా స్థలంలోనే మృతిచెందాడు. జగదీష్‌ను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రాణాలు కోల్పోయాడు. జస్వంత్ ప్రస్తుతం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం సత్తుపల్లి ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై వేంసూరు ఎస్సై కవిత కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



## మూడు నెలల బియ్యం పంపిణీకి

# భారీ స్పందన

### ఉదయం నుంచే రేషన్ షాపుల వద్ద బారులు

- సన్న బియ్యం వల్ల డీలర్లకు పెరిగిన భారం
- సర్వర్ సమస్యలు – లబ్ధిదారులకి తీవ్ర అసౌకర్యం
- 15 రోజుల సమయం సరిపోవడం లేదన్న డీలర్లు
- పోర్టబుల్ సిస్టం వల్ల స్టాక్‌పై సందేహాలు



**ఖమ్మం, మహా:** తెలంగాణ ప్రభుత్వం, కేంద్రం తీసుకున్న నిర్ణయంతో ఒకేసారి మూడు నెలల బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టడం, రాష్ట్రవ్యాప్తంగా డీలర్ల వద్ద ఊహించని రద్దీకి దారితీసింది. గతంలో తినలేని నాణ్యతలేని బియ్యం కారణంగా లబ్ధిదారులు నిరుత్సాహంతో వ్యవహరించినా, ఈసారి అందుతున్న సన్నబియ్యం నాణ్యత మెరుగుపడడంతో ఆయా కుటుంబాల స్పందన స్పష్టంగా మారింది. ఉదయం నుంచే లబ్ధిదారులు బారులు తీరుతున్న దృశ్యాలు ప్రతి షాపు వద్ద కనిపిస్తున్నాయి. దీనితోపాటు సాంకేతిక సమస్యలు, సమయం లోపం, పోర్టబుల్ సిస్టం వల్ల ఏర్పడుతున్న సమస్యలు డీలర్లను ఒత్తిడికి గురిచేస్తున్నాయి. ఈ పర్యవసానంగా బియ్యం సరఫరా వ్యవస్థపై పునరాలోచన అవసరం ఏర్పడింది. ఖమ్మం జిల్లాలో మూడు నెలల బియ్యం పంపిణీకి అనూహ్య స్పందన లభిస్తోంది. జిల్లాలోని 21 మండలాల పరిధిలో 748 రేషన్ షాప్‌లు ఉన్నాయి. ఉదయం 7 గంటల నుంచే రేషన్ షాపుల వద్ద లబ్ధిదారులు బారులు తీరడం చూస్తే, ప్రజల్లో ఈ సన్నబియ్యం పట్ల ఉన్న ఆసక్తి స్పష్టంగా తెలుస్తోంది. ఒకేసారి మూడు నెలల బియ్యం ఇవ్వడం వల్ల ప్రతి లబ్ధిదారుడు 18 కిలోల బియ్యం పొందుతుండగా, అందుకు తగ్గ రద్దీ కంట్రోల్ చేయడం డీలర్లకు అసాధ్యంగా మారింది. ముఖ్యంగా టోకెన్ల పద్ధతిలో షాపులు నిర్వహిస్తున్నప్పటికీ, ఐరిష్, ఫింగర్ ప్రింట్ సేకరణలో జాప్యం, సర్వర్ల సమస్యలు డీలర్లను ఇబ్బందుల్లో నెట్టేశాయి. ఈసారి పంపిణీ జరుగుతున్న బియ్యం నాణ్యత మెరుగ్గా ఉండడంతో గతంలో లాగే దొడ్డు బియ్యం మార్కెట్‌లో అమ్మే పరిస్థితి తగ్గింది. ఇది నాణ్యతపై ప్రభుత్వ నిఘా ప్రభావం అని చెప్పవచ్చు. అయినా రేషన్ డీలర్లు మాత్రం పెద్ద ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఒక లబ్ధిదారుడికి కనీసం 15 నిమిషాల సమయం పడుతున్న నేపథ్యంలో, రోజుకు 20 మందికి పైగా పంపిణీ చేయలేని దుస్థితి నెలకొంది. మరోవైపు కేంద్రం రాష్ట్రం కలిపి 5:1 నిష్పత్తిలో బియ్యం ఇవ్వాల్సి ఉండటంతో, ఒక్కో లబ్ధిదారుడి కోసం రెండు విడతల బయోమెట్రిక్ ప్రక్రియ చేయాల్సిన పరిస్థితి ఉంది. ఇది మరింత జాప్యానికి కారణమవుతోంది. పోర్టబుల్ సిస్టం వల్ల కూడా కొత్త సమస్యలు తలెత్తుతున్నాయి. ఇతర గ్రామాలకు చెందిన వారు మన గ్రామాల్లోనే బియ్యం తీసుకుంటుండడంతో, షాపుల్లో స్టాక్ లోపం భయంతో వాస్తవ లబ్ధిదారులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. వారికి ముందుగానే అదనపు బియ్యం కేటాయించాలని డీలర్లు విజ్ఞప్తి చేస్తున్నారు. సరఫరా సమయంలో తూకం లోపం కూడా ఒక సమస్యగా మారుతోంది. ఎంఎల్‌ఎస్ పాయింట్ల నుంచి పంపే 50 కేజీల బస్తాల్లో కొన్ని 40 కేజీలకు కూడా తక్కువగా ఉండటంతో డీలర్లు గట్టిగా స్పందిస్తున్నారు. ఇదే విధంగా కొనసాగితే అసలు లబ్ధిదారులకు సరిపోయే బియ్యం సరఫరా కాకుండా పోవచ్చు. ఇక, జనవరి నుంచి మే వరకు 5,298 కొత్త రేషన్ కార్డులు జారీ కాగా, ఇప్పటికీ దాదాపు 48,971 దరఖాస్తుల పరిశీలన కిందనే ఉంది. పెరుగుతున్న లబ్ధిదారుల సంఖ్య దృష్ట్యా అధికారులు కొత్త కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం నెలకొంది. నిర్ణీత గడువులో పంపిణీ పూర్తి కావడం లేదు ప్రస్తుతం మూడు నెలల బియ్యం 15 రోజుల వ్యవధిలో పంపిణీ చేయడం కష్టం అవుతుండటంతో, డీలర్లు గడువు పొడిగించాలని కోరుతున్నారు. కనీసం మరో పది రోజులు పెంచితే షాపులకు భారం తగ్గుతుంది. అలాగే ఫింగర్ ప్రింట్, ఐరిష్ వేరే వేరే సార్లు తీసుకోవడం వల్ల జరుగుతున్న ఆలస్యం తగ్గించడానికి సాంకేతికంగా కొత్త మార్గాలు అన్వేషించాల్సిన అవసరం ఉంది.

ప్రభుత్వ నూతన నిర్ణయం ప్రజలకు ఊరటనిచ్చేలా ఉన్నప్పటికీ, అమలు స్థాయిలో ఎదురవుతున్న సవాళ్లు అధికార యంత్రాంగం వెంటనే దృష్టిలో పెట్టుకోవాలి. పంపిణీ సమయాన్ని పొడిగించడం, పోర్టబుల్ స్టాక్ వేరు చేయడం, సరఫరా నాణ్యతపై నిఘా పెరగడం వంటి మార్గాలు సరైన సమయంలో చేపడితే ఈ పథకం విజయవంతం కావచ్చు. చివరికి %–% తినదగిన బియ్యం ఇచ్చే ప్రయత్నం ప్రజల మద్దతు గెలుచుకోవడంలో కీలక ఘట్టంగా నిలుస్తోంది.

## అఖిలభారత ఐక్య రైతు సంఘం మహాసభలకు శుభారంభం

### జూన్ 11న రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహణ

**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం జిల్లాలో గత 50 ఏళ్లుగా రైతు కూలీ సంఘం పేరుతో అనేక ఉద్యమాలు నిర్వహించిన రైతు సంఘం, ఇప్పుడు మారుతున్న రాజకీయ%–%ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని 'అఖిలభారత ఐక్య రైతు సంఘం' పేరుతో తన తొలి మహాసభను ఏర్పాటు చేయనుంది. ఈ మహాసభ జూన్ 11న ఖమ్మంలోని రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నారు. ఈ సభను మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ప్రారంభించనున్నారు. ముఖ్య వక్తలుగా ఐక్య రైతు సంఘం తెలంగాణ అధ్యక్షుడు కె.రంగయ్య, రాష్ట్ర నేత గుర్రం అచ్చయ్య పాల్గొంటారు. ఈ సందర్భంగా ఖమ్మంలో జరిగిన జిల్లా సమావేశంలో, జిల్లా అధ్యక్షుడు మలీదు నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఇందులో మాట్లాడుతూ గుర్రం అచ్చయ్య %–% "కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేయాలని చూస్తోంది. దీనికి వ్యతిరేకంగా రైతులు ఐక్యంగా పోరాటం చేయాలి," అని పిలుపునిచ్చారు. రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలని, స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలని, ప్రైవేట్ కంపెనీల విత్తనాల పైన పెత్తనాన్ని నిషేధించాలని, ప్రభుత్వమే నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ, ప్రభుత్వ హామీల అమలుపై విమర్శలు, భవిష్యత్ ఉద్యమ లక్ష్యాలపై నిర్ణయాలు తీసుకోనున్నారు. జిల్లా ప్రజలు మహాసభ విజయవంతానికి సహకరించాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఈ సందర్భంగా మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు, నాయకులు కోలేటి నాగేశ్వరరావు, కేలోతు లక్ష్మణ్, పాశం అప్పారావు, కుర్ర వెంకన్న, వడ్డే వెంకటేశ్వర్లు, జరుపుల దేవుల తదితరులు పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
8-6-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# రాజీవ్ స్వగృహ ఫ్లాట్లు విక్రయానికి సిద్ధం

**హౌసింగ్ బోర్డు ప్లాట్లకు ఓపెన్ వేలం..పోలేపల్లిలో టవర్ల యూనిట్ విక్రయ విధానం.. నిధుల కోసం ఆస్తుల వినియోగానికి క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్**

**ఖమ్మం, మహా:** రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం అవసరమైన నిధుల సమీకరణకు ఒక కీలక మెట్టు వేసింది ప్రభుత్వం. గృహనిర్మాణ శాఖ కార్యదర్శి డాక్టర్ జ్యోతిబుద్ధ ప్రకాశ్, హౌసింగ్ బోర్డు కమిషనర్ వీపీ గౌతం సిద్ధం చేసిన ప్రతిపాదనలకు సంబంధించి, నిధుల సమీకరణలపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఈ నెల 20వ తేదీన అధికారిక నోటిఫికేషన్ విడుదల చేయాలని నిర్ణయించారు.

## విక్రయానికి సిద్ధంగా ఉన్న ఆస్తులు

రాజీవ్ స్వగృహ పథకం ద్వారా పలు జిల్లాలలో నిర్మించిన అపార్ట్‌మెంట్లలో పూర్తయిన, పాక్షికంగా పూర్తయిన ఫ్లాట్లతోపాటు, ఓపెన్ ప్లాట్లు కూడా ఈ వేలంలో భాగమయ్యాయి. అలాగే, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఉన్న నాలుగు ప్రధాన ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న స్థలాలు కూడా వేలానికి ఉంచనున్నారు. అన్ని ఆస్తులూ వివాదాలులేనివిగా, పారదర్శకంగా విక్రయించనున్నట్లు హౌసింగ్ సంస్థ పేర్కొంది.

## పోలేపల్లిలో ప్రత్యేక మోడల్

ఖమ్మం జిల్లా పోలేపల్లిలో అసంపూర్ణంగా ఉన్న టవర్లను ఒక యూనిట్‌గా (ఒక్క టవర్‌లో సుమారు 100 నుంచి 150 వరకు ఫ్లాట్లు) ఏక మొత్తంగా విక్రయించనున్నట్లు అధికారులు వెల్లడించారు. దీనివల్ల ఒకే సంస్థ లేదా బిల్డర్ గ్రూప్ ఫుల్ యూనిట్‌ను సొంతం చేసుకునే అవకాశం లభిస్తుంది. దీన్ని ఓపెన్ గ్రూప్ బిడ్డింగ్ విధానంలో నిర్వహించి పారదర్శకతను కాపాడనున్నారు.

## కొనుగోలు దారులకున్న అవకాశాలు

ఈ ఆస్తులను కొనుగోలు చేయాలనుకునే బిల్డర్లు, హౌసింగ్ సంస్థలు, గ్రూప్‌లు ముందుగానే తమ ఆసక్తిని నమోదు చేసుకోవచ్చు. పెద్ద స్థాయిలో అపార్ట్‌మెంట్ల అవసరం ఉన్న సంస్థలకు ఇది చక్కటి అవకాశంగా నిలవనుంది. గృహ నిర్మాణ సంస్థ కమిషనర్ గౌతం మాట్లాడుతూ – “సర్వసాధారణ ప్రజలు కూడా తమ ఆర్థిక సామర్థ్యాన్ని బట్టి ఆసక్తిగా పాల్గొనవచ్చు. భవిష్యత్తులో ఇలాంటివి మరిన్ని చేర్చే యోచనతో ఉన్నాం,” అని చెప్పారు.

## నిధుల సమీకరణ అభివృద్ధికి బలమైన అడుగు

ఈ ప్రణాళిక ద్వారా ప్రభుత్వ ఖాతాలో పలు కోట్ల రూపాయల ఆదాయం వచ్చే అవకాశముంది. అది మౌలిక సదుపాయాల కల్పన, పేదల గృహ నిర్మాణం, పునర్నిర్మాణ కార్యక్రమాలకు ఉపయోగపడనుంది. దీనితో పాటు, నగరాల్లో వృద్ధి చెందిన ఖాళీ స్థలాలపై ఆక్రమణలు, వ్యర్థ వినియోగానికి ఫుల్ స్టాప్ పడనుంది. ఈ విధానం ద్వారా ప్రభుత్వం రెండు ముఖ్య లక్ష్యాలను సాధించబోతోంది ఖజానాకి ఆదాయం, ప్రజలకు స్థిరాస్తి కొనుగోలు అవకాశం. ఒకేసారి ఖాళీ స్థలాల వినియోగాన్ని పెంచుతూ, గృహ అవసరాలు తీర్చేందుకు ఇది ఒక వినూత్న ప్రయోగంగా నిలవనుంది. జూన్ 20న విడుదలయ్యే నోటిఫికేషన్ వివరాలు కోసం పౌరులు, సంస్థలు సన్నద్ధంగా ఉండాలని హౌసింగ్ శాఖ సూచించింది.